క్లుప్తంగా

'గొప్ప కార్యం ఉపనయనాలు'



ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న నిర్వాహకులు

నిజామాబాద్ రూరల్: వేద రక్షణ కోసం ధార్మిక వికాసానికి ఉచిత ఉపనయన సంస్కారం నిర్వహించడం గొప్ప కార్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. 23న సుభాష్‌నగర్ శ్రీ రామాలయంలో 21 మంది వటువులకు ఉచిత ఉపనయ సంస్కార మహోత్సవానికి ఆహ్వానిస్తూ నిర్వాహకులు జయంత్ కుమార్, రొట్టె సురేష్ శర్మలు ఆదివారం అర్బన్ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. గొప్ప కార్యం చేయడానికి ముందుకు వచ్చిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఉచిత ఉపనయనాల మహోత్సవానికి బ్రాహ్మణ బంధువులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

డంపింగ్ యార్డులోని మంటలను అరికట్టండి

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణ శివారు మున్సిపల్ డంపింగ్ యార్డులో చెలరేగిన మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. ఆదివారం పట్టణ శివారులోని డంపింగ్ యార్డులో చెలరేగిన మంటలను మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణతో కలిసి పరిశీలించారు. జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. మంటలు చెలరేగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

వనజీవి రామయ్యకు ఘన నివాళులు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఆదివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రజనీష్ కిరాడ్ మాట్లాడుతూ.. 'వనజీవి రామయ్య కోటి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు. నేటి యువతరం ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పర్యావర ణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలన్నారు. కార్యద ర్శి రాస ఆనంద్, గౌరవ సభ్యుడు కాంతి గంగారెడ్డి, చరణ్ రెడ్డి, విజయ సారథి, పట్వారి గోపి కృష్ణ, రాధా కిషన్, ప్రాజెక్ట్ చైర్మన్ పట్వారి తులసి, ఖాందేశ్ సత్యం, మారుతి, నరేష్ తదితరులున్నారు.

ప్రారంభమైన ఓపెన్ ఇంటర్ పరీక్షలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని రాంమందిర్, బాలికల పాఠశాల, బాలుర, పెర్కిట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో ఓపెన్ ఇంటర్ పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకిసేవ నిర్వహించనున్నట్లు కమిటి సభ్యులు పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మాక్లూర్: సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి డబ్బులు మంజూరైన లబ్ధిదారులకు ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌రావు చెక్కులను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన బి సత్యెమ్మకు రూ.12 వేలు, కృష్ణానగర్‌కు చెందిన నాగేశ్వర్‌రావుకు రూ.60 వేలు మంజూరయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి సూచన మేరకు ఆ చెక్కులను వెంకటేశ్వర్‌రావు లబ్ధిదారులకు అందజేశారు. నాయకులు జాఫర్, అలీమ్, స్వామి, శ్రీను, రాజు, పార్టీ మీడియా మండల కన్వీనర్ జైల్‌సింగ్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు హుష్‌కాకి..!

- మాణిక్‌భండార్ నుంచి దాస్‌నగర్ వరకు డ్రెయినేజీల నిర్మాణం
- పనుల్లో కనిపించని నాణ్యత
- పర్యవేక్షించని అధికారులు



మాణిక్‌భండార్ ప్రాంతంలో కొనసాగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులు



నిర్మాణ పనులకు వాడుతున్న నాసిరకం కంకర



క్యూరింగ్ చేయని డ్రెయినేజీ

నిజామాబాద్‌నాగారం: హడావుడిగా పనులు చేసి చేతులు దులుపుకోవడం కాంట్రాక్టర్లకు అలవాటై పోయింది. అందుకే రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు తదితర పనుల్లో కనీస నాణ్యత ప్రమాణాలు కనిపించడం లేదు. పది కాలాలు ఉండాల్సిన నిర్మాణాలు కొన్ని రోజులకే వాటిలోని డొల్లతనం బయటపడుతోంది. పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని 2వ డివిజన్ మాణిక్‌భండార్ నుంచి దాస్‌నగర్ వరకు వెళ్లే రహదారికి ఇరుపక్కలా డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. హడావుడిగా పనులు పూర్తి చేస్తున్నారే గానీ కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. డ్రైనేజీ నిర్మాణంలో నాసిరకం కంకర, ఇసుక వాడుతున్నారు. స్లాబ్ వేసిన తర్వాత క్యూరింగ్ చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. డ్రైనేజీ కోసం తవ్విన మట్టినే మళ్లీ మాత్రమే వాడుతున్నారు. మొరం వాడటం లేదు. నీళ్లు కూడా సక్రమంగా పెట్టడం లేదు. అలాగే గోల్‌హనుమాన్ నుంచి వీక్లీ మార్కెట్ వరకు వెళ్లే రహదారిలో, వంద ఫీట్ల రోడ్డులో డ్రైనేజీలు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండానే నిర్మిస్తున్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



నగరంలో మాణిక్‌భండార్ నుంచి దాస్‌నగర్ వరకు డ్రైనేజీ, కల్వర్టు నిర్మాణం అంతా నాసిరకంగా ఉంది. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి. స్లాబ్‌లపై నీరు పోయడం లేదు. మొరం వేయడం లేదు. నాసికరం పనులు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. లేకుంటే ప్రజలతో కలిసి ఆందోళన చేస్తాం. – గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, అఖిల భారత రైతు కూలీ సంఘం

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

- బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ఒక్కటే..
- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



శ్రీనగర్‌లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది..పార్టీ పని అయిపోయిందని అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉరుకోబోమని.. ఖబర్దార్ అని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఒక్కటేనని కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తెలియకుండా మాట్లాడితే వారికి తగిన గుణపాఠం చెబుతామని మండిపడ్డారు. ఆదివారం మండలంలోని రాంనగర్, శాస్త్రినగర్, శ్రీనగర్ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిందన్నారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుందని ఆరోపించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించినా సిగ్గురాలేదన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్ గౌడ్, గుండారం సింగిల్ విండో చైర్మన్ దాసరి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగిర్తి బాగారెడ్డి, అగ్గు భోజన్న, ఒడ్డెన్న, నగేష్, శ్రీనివాస్, మోహన్, రాంజేంద్ర ప్రసాద్, కిరణ్, రాజు, దత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని వినతి



సన్మానిస్తున్న మహాలక్ష్మీనగర్‌కాలనీవాసులు

నిజామాబాద్ రూరల్: రూరల్ పరిధిలోగల మహాలక్ష్మీనగర్ కాలనీ–2 డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో కాలనీవాసులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని కంఠేశ్వర్ బైపాస్ వద్ద గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో సీసీ రోడ్లు లేవని, అదేవిధంగా డ్రైనేజీలు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు. కాలనీ వాసులు మహేష్ రెడ్డి, సాయిలు, రవి, నామసింగ్, మూర్తి, మహేందర్, సత్యనారాయణ, మధు, గజ్జెల శంకర్, గంగాధర్, నాగరాజు శర్మ .హరిష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల కుదింపు ప్రయత్నాలను విరమించుకోవాలి

- కామన్ స్కూల్ విధానం అమలు చేయాలి
- డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శామ్యూల్



మాట్లాడుతున్న డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శామ్యూల్

నిజామాబాద్ అర్బన్: పాఠశాలల కుదింపు ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శామ్యూల్ హితవు పలికారు. జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో ఏర్పాటైన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ప్రజల పిల్లలందరికీ నాణ్యమైన ఉచితమైన విద్యనందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న విద్యా రంగ లక్ష్యాలు నెరవేరాలంటే కామన్ స్కూల్ విద్యా విధానం ఒకటే పరిష్కార మార్గమని, ఈ విధానాన్ని అమలు చేయాలని డాక్టర్ డీఎస్ కొఠారి కమిషన్ 1966లోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించిందని తెలిపారు. కానీ నేటికీ ప్రభుత్వాలు కామన్ స్కూల్ విధానం అమలు చేయాలనే ఆలోచన చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా కామన్ స్కూల్ విధానంపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కౌన్సిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. వార్షిక కౌన్సిల్స్ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి కె. ఒమాజీ డీటీఎఫ్ కార్యకలాపాలపై కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం నివేదికపై సుదీర్ఘంగా కౌన్సిల్‌లో చర్చించిన అనంతరం నివేదికను ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదించింది. డీటీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

దొడ్డు వడ్లు కొంటలేరు సారూ!



ముషీర్‌నగర్‌లో దొడ్డు వడ్ల కుప్పలు

సిరికొండ: కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు రకం వడ్లు కొంటలేరు సారూ అని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి సీజన్‌లో ఎక్కువ మంది రైతులు సన్న రకం వడ్లను సాగు చేయగా, కొద్ది మంది రైతులు దొడ్డు రకం వడ్లను సాగు చేశారు. ముషీర్‌నగర్, తూంపల్లి, కొండాపూర్ తదితర గ్రామాల్లో దొడ్డు రకం వడ్లకు అనుమతి రాక కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. దొడ్డు రకం వడ్లను ఎండబెట్టి కుప్పలు పోసి ఉంచామని, అకాల వర్షాల నుంచి కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నామని ముషీర్‌నగర్‌కు చెందిన బట్టు లింబా అనే రైతు వాపోయారు.

సమాచారం..

నేడు ధర్పల్లిలో భూభారతిపై అవగాహన సదస్సు

ధర్పల్లి: మండల కేంద్రంలోని రైతు వేదికలలో సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో భూభారతిపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మాలతి తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హాజరవుతారని ఆమె పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు హాజరుకావాలని కోరారు.

27న బ్రాహ్మణ బంధువుల ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్ రూరల్: జిల్లా బ్రాహ్మణ బంధువుల ఆత్మీయ సమ్మేళనం 27న ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లాలోని బ్రాహ్మణులందరు పాల్గొనాలని జిల్లా బ్రాహ్మణ సంఘం ఆయాక్షుడు ప్రవీణ్ దేశ్‌పాండే కోరారు. అర్సపల్లి పురుషోత్తం గుప్తా కళ్యాణ మండపం(న్యాల్‌కల్ రోడ్)లో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైనటువంటి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర శాశ్వత చైర్మన్ అధ్యక్షులు మోత్కూరి రామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వైద్య ప్రభాకర్ శర్మ, కోశాధికారి సముద్రాల విజయసారథిలు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని తెలిపారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండగ



ధర్పల్లి: దుబ్బాకలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇంటికొక్క బోనం చొప్పున, డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు, యువకులు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి తరలి వెళ్లారు. పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రుద్రూర్: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం(ఇంగ్లీష్ మీడియం)లో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి బి.శ్యామల తెలిపారు. ఆరో తరగతిలో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు స్కూల్ బోనాఫైడ్, ఆధార్ కార్డు, కుల, ఆదాయ, జనన, ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలు, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు జతపర్చాలని పేర్కొన్నారు. అర్హత, సీట్ల కేటాయింపులో అనాథలు, తల్లి, తండ్రి లేని వారికి తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. స్కూల్ యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందజేస్తామన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాజిరెడ్డి జగన్

మోపాల్: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అండగా ఉంటామని పార్టీ నియోజకవర్గ నాయకులు బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నగర శివారులోని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో మండలంలోని చిన్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ , కాంగ్రెస్ నాయకులు జగన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. కార్యకర్తలను బీఆర్ఎస్ కాపాడుకుంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని సూచించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజారిటీ సీట్లు గెలుపొంతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ గ్రామ అధ్యక్షుడు సిద్ధార్థరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రూప్‌సింగ్ బీఆర్ఎస్‌లో చేరారు. నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జికి సివిల్ కోర్టు సిబ్బంది వీడ్కోలు



జడ్జికి సన్మానం చేస్తున్న సివిల్‌కోర్టు సిబ్బంది

ఖలీల్‌వాడి: జిల్లా జడ్జి సునీతా కుంచాల బదిలీపై పెద్దపల్లి జిల్లా కోర్టుకు వెళ్తుండటంతో నిజామాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బంది ఆమెను శాలువా, మెమోంటోతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఆదివారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి సునీత మాట్లాడుతూ.. సివిల్ కోర్టు సిబ్బంది కోర్టులో దాఖలైన దావాలను చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.

నేటి రైతు సదస్సులో పాల్గొననున్న పీసీసీ చీఫ్

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో జరుగుతున్న రాష్ట్ర రైతు సదస్సులో పాల్గొనేందుకు పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొననున్నట్లు డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. మూడు రోజుల సదస్సులో తొలి రోజు ప్రారంభోత్సవానికి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులతో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉదయం 11 గంటలకు రానున్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్నారు.

సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం



దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న షబ్బీర్ అలీ , నుడా చైర్మన్ కేశ వేణు, ఇతర నాయకులు

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న షబ్బీర్ అలీ

నిజామాబాద్ సిటీ: ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న చరిత్రాత్మిక నిర్ణయమని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 17వ డివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో దళితులతో కలిసి వారి ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులుంటే పరిష్కరించాలన్నారు. నుడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నాయకులు రత్నాకర్, జావెద్ అక్రమ్, పంచరెడ్డి సుదర్శన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ముప్పై ఏళ్ల కల నెరవేరింది

నిజామాబాద్ అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వం భాషా పండితుల 30 ఏళ్ల కల నెరవేర్చిందని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తరఫున పదోన్నతులు లభించినందుకు కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా పాల్గొన్న షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున వేతనాలు అందింస్తోందన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే విద్యా వ్యవస్థ ఎంతో మెరుగుపడిందన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయన్నారు.

కురుమ సంఘ భవనం ప్రారంభం

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని పులాంగ్ రోడ్డులో నూతనంగా నిర్మించిన కురుమ సంఘం కమ్యూనిటీ హాల్‌ను నుడా చైర్మన్ కేశ వేణుతో కలిసి షబ్బీర్ అలీ ప్రారంభించారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో అన్ని కులాలు, అన్ని మతాలవారికి సమాన ప్రాధాన్యత ఉంటుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ఎజెండా అన్నారు.

మాదిగ ఉద్యోగుల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని రోడ్లు భవనాల అతిథిగృహంలో ఆదివారం మాదిగ ఉద్యోగుల స మాఖ్య నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నా రు. జిల్లా అధ్యక్షుడిగా నూతపల్లి మారుతి, ప్రధాన కార్యదర్శిగా సంకేపల్లి గంగాధర్, కోశాధికారిగా ఇందూరు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాబా శ్రీనివాస్, అదనపు జనరల్ సెక్రటరీగా గద్దల రమే షులు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలుమల.సురేష్, జాతీ య నాయకులు తెడ్డు గంగారాం, రేణిగుంట నాంపల్లి వ్యవహరించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	96,400	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	88,985	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	25	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	25	50
బర్బినుకాయ	100	150	గోబిగడ్డ	10	20
కాకరకాయ	50	90	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	75
కొత్తిమీర	30	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80	మామిడికాయ	20	40

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 ఓదెల-2(తెలుగు)-10.40, 1.30, 4.30, 7.20, 10.20
- స్క్రీన్-2 గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-11.00, 10.40
- ఒక్కడు(తెలుగు)-1.40, 7.40
- స్క్రీన్-3 అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి(తెలుగు)-11.00, 1.35, 4.30, 7.25, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి(తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00, 10.00
- స్క్రీన్-2 ఓదెల-2(తెలుగు)-10.00, 1.05, 4.10, 7.15, 10.20
- స్క్రీన్-3 పాడింగ్టన్ (హిందీ)-11.05
- జాట్(హిందీ)-1.30
- సిన్నర్స్(ఇంగ్లీష్)-4.40, 7.40, 10.40
- స్క్రీన్-4 డియర్ ఉమ(తెలుగు)-11.00
- ది చూసన్ లాస్ట్ సూపర్(ఇంగ్లీష్)-2.10
- జాక్(తెలుగు)-4.45- పాడింగ్టన్ (ఇంగ్లీష్)-7.40
- మధురం(తెలుగు)-10.05

లలితామహల్ కోర్ట్ (తెలుగు)
దేవి అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (తెలుగు)
నటరాజ్ జాట్(హిందీ), **విజయ్** మ్యాడ్ స్క్వేర్